# News Items in Various News Papers on 04-02-2017

## In Namaste Telangana



మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల

### కేంద్ర పథకాల కింద అధిక నిధులు తేవాలి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మహిళా శక్తి కేంద్రాల ఏర్పాటులో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖకు కేంద్రం నుంచి రూ.12.75 కోట్లు రావచ్చునని ఆ శాఖ మంత్రి తుమ్మల పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో గత సంవత్సరం మహిళా, శిశు సంక్షేమ శాఖకు రూ. 17,640 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 22,095 కోట్లు కేటాయించారని, 27 శాతం వృద్ధితో బడ్జెట్ కేటాయింపులున్నాయని విశ్లేషించారు. సమవేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి జగదీశ్వర్, డైరెక్టర్ విజయేంద్ర, జేడీ శైలజ పాల్గొన్నారు. రోడ్లు, భవనాల శాఖ అధికారులతో నిర్వహించిన మరో సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో రోడ్లు, భవనాల శాఖకు కేటాయించిన నిధుల్లో ఎక్కువ మొత్తం రాష్ట్రానికి వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, ఈఎన్సీలు రవీందర్‌రావు, గణపతిరెడ్డి, సీఈ మహేందర్ పాల్గొన్నారు.

Sat, 04 February 2017
epaper.namasthetelangaana.com/c/16587405

## In EENADU

### రహదారి ప్రాజెక్టులకు ప్రణాళికలు:తుమ్మల

ఈనాడు, హైదరాబాద్: రహదారుల నిర్మాణానికి కేంద్రం నుంచి అధికంగా నిధులు రాబట్టేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. హైదరాబాద్- కరీంనగర్ రాజీవ్‌రహదారి, హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారులను జాతీయ రహదారులుగా నవీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆయా ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు సాధించాలని తెలిపారు. శుక్రవారమిక్కడ రోడ్లు భవనాలశాఖ ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, ఈఎన్‌సీ రవీందర్‌రావు, గణపతిరెడ్డి, సీఈలు మహేందర్, చంద్రశేఖర్‌రెడ్డితో మంత్రి సమీక్ష నిర్వహించారు. రహదారి భద్రతా పనులకు 2017-18 కేంద్ర బడ్జెట్‌లో రూ.5217కోట్లు కేటాయించారని, అందులో ఎక్కువ నిధులు రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నించాలని సూచించారు.

## In Andhra Prabha

# సత్వరమే కేంద్ర నిధులు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : కేంద్రం ప్రకటించిన నిధులను శీఘ్రంగా పొందేలా అధికారులు కృషి చేయాలని, ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో వివిధ పథకాల రూపంలో సుమారు రూ. 13వేల కోట్ల నిధులను సాధించామని మహిళా, శిశు సంక్షేమ, ఆర్ అండ్ బీశాఖా మంత్రి తుమ్మలనాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఆయన ఈ రెండు శాఖలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర సహాయ నిధులు, గ్రాంటులపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్ర వాటా నిధులు, పొందేందుకు అనుసరించాల్సిన మార్గాలపై చర్చించారు. కేంద్ర ప్రకటిత నిధులకు తోడు అదనపు నిధుల సాధనకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన చెప్పారు. ప్రస్తుత 2016-17 ఆర్థిక ఏడాదిలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ. 2900కోట్లు, నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి రూ. 8వేల కోట్లు, తీవ్రవాద ప్రభావితా ప్రాంతాల్లో రహదారులకు రూ. 1290కోట్లు, కేంద్ర రహదారులకు రూ. 1020 కోట్లు, రహదారి భద్రతా ఇంజనీరింగ్ విభాగానికి రూ. 90కోట్లు మంజూరీ అయ్యాయని చెప్పారు. అయితే ఈ ఏడాది వీటికి

● సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయండి ● సమీక్షలో అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

ఇచ్చే నిధులపై సమావేశంలో చర్చించారు. నిర్దేశిత నిధులను సత్వరమే సాధించడంతోపాటు పనులను శీఘ్రగతిన ప్రారంభించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. గత నిధుల వినియోగం, చేసిన ఖర్చులపై ఎప్పటికప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికేట్లను కేంద్రానికి అందించి మలివిడత నిధులకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి అప్రమత్తంగా ఉండాలన్నారు.

### మహిళా, శిశు సంక్షేమానికి కేంద్ర నిధులు

భారత ప్రభుత్వ పథకాలకు సంబంధించి సాధ్యమైనంత ఎక్కువ మొతాలను తెచ్చుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం అధికారులను ఆదేశించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, సద్వినియోగంపై ఆయన శుక్రవారం సమీక్షించారు. కేంద్ర నిధులను సాధించి వాటితో మహిళా, శిశు పౌష్టికాహారానికి అందించాలన్నారు. ఇతర శాఖల్లో మహిళలకు యెందిన పథకాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, ఎస్ఎన్‌పీ, శిక్షణ- నిర్మాణం వంటి అంశాలకు రూ. 1000 కోట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 35700 అంగన్‌వాడీ కేంద్రాలకు భారీగా నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ. 12.75 కోట్లు మహిళా శక్తి కేంద్రాల ఏర్పాటుకు నిధులు రానున్నాయన్నారు.

ప్రధానంగా హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి, హైదరాబాద్-నాగార్జున సాగర్ రహదారులను జాతీయ రహదారులుగా నవీకరణ చేసే ప్రతిపాధనలను రూపొందించాలని ఆదేశించారు. వీటిపై కేంద్ర ఆమోదం పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని ఆయన నిర్ణయించారు. పథకాల అమలుకు ఢిల్లీలో ముఖ్య కార్యదర్శి లేదా ప్రధాన ఇంజనీరు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2017-18 ఆర్థిక ఏడాదిలో రూ. 5217కోట్లను రహదారి భద్రతా పనులకు కేటాయించిందని, ఈ మొత్తాన్ని అన్ని రాష్ట్రాలకూ సర్దుబాటు చేస్తారని ఆయన తెలిపారు. ఈ పథకంలో సింహ భాగాన్ని దక్కించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.

ఇతర పథకాల కింద కేంద్రం పొందుపర్చిన నిధుల్లో ఎక్కువ వాటాను సాధించేలా, రాష్ట్రానికి అధిక లబ్ధి చేకూరేలా అధికారులు ప్రయత్నించాలన్నారు. సమావేశంలో భాగంగా శాసనసభ్యుల నివాస, కార్యాలయ భవనాల పురోగతిపై కూడా సమీక్షించారు. ఇందులో భాగంగా 119 నియోజకవర్గాల్లోగానూ 104 మంజూరీ అయ్యాయన్నారు. హైదరాబాద్‌లో 15చోట్ల నిర్మాణాలు చేపట్టలేదని, 5 స్థల సేకరణ జాప్యంతో ఆలస్యమవుతున్నాయని తెలిపారు. 99 భవనాలకు అంచనాలు రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 1కోటి చొప్పున రూ. 99కోట్లను కేటాయించామన్నారు. వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆయనప ఆదేశించారు. 65 నిర్మాణాలకు స్థల సేకరణ పూర్తయిందని, 29 నిర్మాణాలు మొదలయ్యాయన్నారు. 36 నిర్మాణాలు మొదలు కావాల్సి ఉందన్నారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాఖా పరిధిలో ఖాళీలను అడిగి తెలుసుకున్న ఆయన అవసరానికి మించి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలకు సర్దుబాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ, ఇఎన్‌సీ గణపతిరెడ్డి, సీఇ మహేందర్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Sat, 04 February 2017
epaper.prabhanews.com//c/16606188

## In Nava Telangana

# రోడ్లకు మరిన్ని నిధులు సాధించాలి

**అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష**

**నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్**

రోడ్లు, భవనాల శాఖ అధికారులు, ఇంజనీర్లతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. కేంద్రం నుంచి రోడ్లు, భవనాల శాఖకు నిధులు త్వరగా వచ్చేలా క షి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2016-17లో రాష్ట్రానికి రూ.13,300 కోట్లు సాధించామని, ఈ ఏడాది నిధుల మొత్తం పెరిగేలా క షి చేయాలని సూచించారు. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధుల విషయంలో ఆయా నిధుల జమ, ఖర్చు, యుసిలను ఎప్పటికప్పుడు కేంద్రానికి అందించి మలివిడతల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రత పనులకు కేటాయించిన రూ.5217 కోట్లలో ఎక్కువ భాగాన్ని రాష్ట్రం చేజిక్కించుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇతర స్కీమ్‌ల కింద కేటాయించిన నిధులను రాబట్టుకోవాలన్నారు. హైదరాబాద్-కరీంనగర్ రోడ్డు ఎన్‌హెచ్‌గా మార్చే ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. హైదరాబాద్-నాగార్జునసాగర్ రోడ్డు ఎన్‌హెచ్‌గా మార్చే ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.

నవతెలంగాణ Sat, epape

## In Telangana Today

# Centre allocated huge funds for R&B: Minister

**Asks officials to prepare proposals for upgradation of highways**



**DEVELOPMENT PLAN:** *Minister for Roads and Buildings Thummala Nageshwar Rao at a review meeting with the department officials on Friday.*

STATE BUREAU
Hyderabad

Minister for Roads and Buildings Thummala Nageshwar Rao directed officials to prepare proposals for the upgradation of Hyderabad-Karimnagar and Hyderabad-Nagarjunasagar roads as national highways.

During a review meeting on Friday with the R&B officials to assess the Union budget allocations to the department, Rao said due to continuous efforts from Chief Minister K Chandrashekhar Rao, the Central government had sanctioned Rs 13,300 crore during the 2016-17 financial year to develop the roads and buildings in the State.

"For the year 2017-18, the Central government allocated huge funds for the development and construction of new NHs, extremist-affected areas development, CRF and tourism development," Rao said.

He tasked Principal Secretary of R&B with extracting more funds from the Centre by regularly monitoring Delhi officials. The Minister said for the 2017-18 financial year, the Centre had allocated Rs 5,217 crore for road safety works. Now, the Telagana government would submit its proposal for more allocations from the safety fund.

Reviewing the construction of camp offices cum residence buildings for the legislators in Assembly constituency headquarters, the Minister said out of 119 buildings, tenders were completed for 89 buildings and another 30 were in the construction stage. He asked the officials to complete the land acquisition process and handover them to the contractors for early completion. He asked officials to take the help of other department staff and prepare guidelines for the shifting of excess employees in various other departments to R&B department.